ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 1 , 2011

పద్నాల్గవ సమావేశము, సంపుటము II, నంబరు. 2

వికృతి నామ సం. మాఘ బ. 12

**TUESDAY, THE 1ST MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME II, NO. 2**

**10 PHALGUNA, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | : | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**మంగళ వారం, మార్చి 1, 2011**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమం ః

   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. ప్రత్యేక తెలంగాణాపై తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ, తెలంగాణా ప్రాంతం గౌ. సభ్యుల ఆందోళన.

3. సభ వాయిదా.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు**
**2011, మార్చి 1వ తేది, మంగళవారం**
**పధ్నాల్గవ సమావేశపు ఎనిమిదవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ అధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

మిస్టర్ ఛైర్మన్ : ముందుగా క్వశ్చనవర్ తీసుకుందాము .

*(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వర రావు, చేరుపల్లి సీతారాములు, బొమ్మిడి నారాయణ రావు తదితరులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

---

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో జరిగిన కాల్పుల విషయమై....

(ప్రతిపక్ష సభ్యులు ' వడ్డెతాండ్రలో పోలీసుల దమనకాండ నశించాలి', 'మత్స్యకారుల జీవన హక్కులను కాపాడాలి ' అంటూ నినాదాలివ్వసాగారు.)

(సభ్యులు సర్వశ్రీ బొమ్మిడి నారాయణరావు, డా. మసాల పద్మజ, శ్రీ పోట్ల నాగేశ్వరరావు తదితరులు తమ స్థానాలలో లేచి నిలబడి 'సంతబొమ్మాళి భూములనుండి పోలీసులను ఉపసంహరించాలి' అని నినాదాలివ్వసాగారు.)

మిస్టర్ ఛైర్మన్ : నారాయణరావుగారూ, ఒక్క నిముషం ఆగండి. మినిస్టర్‌గారు మాట్లాడతారు.

శ్రీ ఎస్. విజయరామరాజు (పాతపట్నం) : అధ్యక్షా, నిన్న శ్రీకాకుళం జిల్లా కాకరాపల్లి వద్ద వడ్డె తాండ్ర గ్రామంలో జరిగిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తున్నాను. దీనికి సంబంధించి పూర్వాపరాలను, సమగ్రమైన స్టేట్‌మెంట్‌ను హోంశాఖా మంత్రిగారు చెబుతారు.

శ్రీ దాడి వీరభద్రరావు (అనకాపల్లి) : అక్కడ ఉన్న పోలీసులను వెనక్కి రప్పించండి. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించండి.

శ్రీ ఎస్. విజయరామరాజు : ఆ విషయంలో హోం మంత్రిగారు సభకు వచ్చి చెబుతారు. గౌరవ సభ్యులు శాంతించాలి. ఈ రోజే సభకు వచ్చి చెబుతారు. కొంచెం ఓపిక పట్టండి.

శ్రీ దాడి వీరభద్రరావు : ముందు పోలీసులను వెనక్కి రప్పించండి.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : (పశ్చిమగోదావరి) ఇవాళ గృహ దహనాలు జరుగుతున్నాయి సార్. రాక్షస రాజ్యంలో కూడా ఇలా జరగలేదు. శ్రీకాకుళంలో శాంతి లేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ( ఖమ్మం ) : సార్, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మా ఆవేదనను అర్థం చేసుకోండి. క్వశ్చన్ అవర్ ఆపుచేసి ముందు దీనిపై చర్చ జరిపించండి. I request Sri S. Vijayarama Raju, the Hon'ble Minister who is also a senior parliamentarian to take initiative on behalf of the Government and make a statement in connection with the yesterday's incidents. More over you are hailed from that region. కాస్త ముందు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇద్దరు వ్యక్తులు చనిపోయేవారు కాదు కదండీ. కొన్ని వందల ఇళ్లు తగులబెట్టారు, వరి కుప్పలు తగులబెట్టారు. అనేక దౌర్జన్యాలు జరుగుతున్నాయి. అక్కడ ప్రజలకు తిండి దొరకడం లేదు. సభను వాయిదా వేసి ముందు స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి ( హైదరాబాద్ ) : సార్, ఇది చాలా ముఖ్యమైన విషయం ప్రభుత్వం వెంటనే చర్చించవలసిందే, దాంతోపాటు, అంతకంటే రాష్ట్రం అతలాకుతలం అవుతున్న విషయం తెలంగాణా అంశం. ఈ రోజుఎక్కడ చూసినా తెలంగాణా అంశమే. పార్లమెంట్‌లో తెలంగాణా విషయమై బిల్లు పెట్టాలని ఈ సభ ద్వారా మనం రిజల్యూషన్ చేస్తే బాగుంటుంది.

(తెలంగాణా ప్రాంత సభ్యులు – "తెలంగాణా విద్యార్థులపై పోలీసుల అత్యుత్సాహాన్ని ఖండిస్తున్నాము", తెలంగాణా ప్రజా ప్రతినిధులు, ' ' జై తెలంగాణా ' అనే ప్లకార్డులు ప్రదర్శించసాగారు.)

(గౌరవ సభ్యులు సర్వశ్రీ కొంపల్లి యాదవరెడ్డి, ఎన్. రాజలింగం, కె. ఆర్. ఆమోస్, టి. భానుప్రసాదరావు, శ్రీమతి పుల్లా పద్మావతి, కసుకుల జనార్ధన రెడ్డి, ఎస్. ఇంద్రశయన్ రెడ్డి, బి. వెంకటేశ్వర్లు, బి. మోహన్ రెడ్డి, కపిలవాయి దిలీప్ కుమార్, అరికెల నర్సారెడ్డి, పోట్ల నాగేశ్వర రావు, బాలసాని లక్ష్మీనారాయణ, మల్లుల లక్ష్మీనారాయణ, చుక్కా రామయ్య, డి. రాజేశ్వరరావు తదితరులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి 'జై తెలంగాణా, వెంటనే తెలంగాణా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి 'అని నినాదాలివ్వసాగారు.)

ఉ. 10.10

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : జై తెలంగాణా...

(జైజై తెలంగాణా అంటూ తెలంగాణా ప్రాంత గౌరవ సభ్యులు నినాదాలు చేయసాగారు....)

శ్రీ బి. వెంకటేశ్వర్లు : (హైదరాబాద్) నేడే పార్లమెంటులో తెలంగాణా బిల్లును ప్రతిపాదించాలి...

(ఈ నేపథ్యంలో సర్వశ్రీ కపిలవాయి దిలీప్ కుమార్, కొంపల్లి యాదవ రెడ్డి... తదితర తెలంగాణా ప్రాంతం గౌరవ సభ్యులు తమ స్థానాల నుంచి వెల్ ముందుకు రాసాగారు... )

MR. CHAIRMAN: Please resume your seats.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, క్షమించాలి, వెంటనే ఈ అంశంపై తమరు స్పందించాలి...

శ్రీ బి. వెంకటేశ్వర్లు : పార్లమెంటులో తెలంగాణా బిల్లు వెంటనే...

(తెలంగాణా ప్రాంతం గౌరవ సభ్యులు– "పార్లమెంటులో తెలంగాణా బిల్లు వెంటనే ప్రవేశపెట్టాలి "... అంటూ నినాదాలు చేయసాగారు.)

MR. CHAIRMAN: Please resume your seats.

("జైజై తెలంగాణా " అంటూ తెలంగాణా ప్రాంత గౌరవ సభ్యులు నినాదాలు చేయసాగారు....)

MR. CHAIRMAN: The House is not in order. Please cooperate with the Chair.

("పార్లమెంటులో తెలంగాణా బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి "... అంటూ నినాదాలు చేయసాగారు...)

MR. CHAIRMAN: If you do not cooperate with the Chair, I am bound to adjourn the House.

(Interruptions)

I am adjourning the House for 15 minutes.

(The House then adjourned at 10.11 a.m. to meet again after fifteen minutes.)

ఉ.11- 00

**( సభ తిరిగి ఉదయం 11.04 గంటలకు సమావేశమైనది )**

**( గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

***( సభ తిరిగి సమావేశమవగానే ట్రెజరీ బెంచెస్ నుంచి కొందరు కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష పార్టీల నుంచి కొందరు సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచుని ' జై తెలంగాణా - జై జై తెలంగాణా ' అని, ' పార్లమెంటులో తెలంగాణా బిల్లును ప్రవేశపెట్టాలి ' అని నినాదాలు చేసారు. )***

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, నేను కూడా మార్నింగ్ ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాను. ' సాక్షి ' లో పెట్టిన పెట్టుబడుల మీద జాయింట్ లెజిస్లేచర్ కమిటీని నియమించాలని కోరడం జరిగింది. Still we stick on ................

**( తిరిగి ' జై తెలంగాణా – జై జై తెలంగాణా ' నినాదాలు )**

శ్రీ చుక్కా రామయ్య ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : సర్, తెలంగాణాలో పరిస్థితులు రోజు రోజుకూ దిగజారిపోతున్నాయి. ప్రభుత్వానికి పరిస్థితులు అర్థమవడం లేదు, వారు చూడదలచుకోలేదు. కనీసం మీరైనా పట్టించుకుని మా వైపు చూసి, మా తెలంగాణాలోని పరిస్థితులను గురించి ఇక్కడ చర్చించేందుకు అవకాశం కల్పించమని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : టెంత్ క్లాస్ ఎగ్జామ్స్ గురించి మాట్లాడరా ?

శ్రీ చుక్కా రామయ్య : సర్, టెంత్ క్లాస్ ఎగ్జామ్స్ గురించి తరువాత మాట్లాడతాను. ముందు తెలంగాణాలోని పరిస్థితుల గురించి మాట్లాడదలచుకున్నాను.

**( తిరిగి అంతరాయం )**

శ్రీ చేరుపల్లి సీతారాములు ( నల్గొండ ) : సర్, శ్రీకాకుళం జిల్లాలో జరిగిన పోలీసు కాల్పుల ఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. పోలీసు కాల్పులలో చనిపోయిన వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. కాల్పుల ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అసలు వీటికన్నిటికీ కారణమైన విద్యుత్ ప్రాజక్టును రద్దు చేయాలి. విద్యుత్ ప్రాజక్ట్‌ను అక్కడ ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారు. విద్యుత్ ప్రాజక్ట్ వల్ల అనేక మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. పోలీసులు చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారు.

**( తిరిగి ' జై తెలంగాణా – జై జై తెలంగాణా ' ' పార్లమెంటులో తెలంగాణా బిల్లును ప్రవేశ పెట్టాలి ' అని నినాదాలు)**

MR. CHAIRMAN: If you are not going to your seats I am going to adjourn the House.

**( ' ఔర్ ఏక్ ధక్కా, తెలంగాణా పక్కా ' అని సభ్యులు శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి నినాదాలు చేసారు)**

MR. CHAIRMAN: Now, I am adjourning the House. The House will meet after half-an-hour.

(The House then adjourned at 11.09 a.m. to meet after half-an-hour)

12.10 Noon

**(After short break, the House re-assembled at 12.11 Noon With the Hon'ble Chairman in the Chair)**

(సభ మరల ప్రారంభం కాగానే తెలంగాణా ప్రాంత కాంగ్రెస్ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడి ప్లకార్డులు ప్రదర్శిస్తూ "పార్లమెంటులో వెంటనే తెలంగాణా బిల్లు ప్రవేశపెట్టాలి......... జై తెలంగాణా ...... జై జై తెలంగాణా "...... అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

Mr. CHAIRMAN: I am appealing all the Hon'ble Members that the House should come to the order, so that we can go along with the agenda.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : తెలంగాణా బిల్లు పెట్టించండి సార్......

(ఈ దశలో సభ్యులు సర్వశ్రీ కె.యాదవ రెడ్డి మరియు శ్రీ బి.మోహన్ రెడ్డి "ఔర్ ఏక్ ధక్కా తెలంగాణా పక్కా........ ఔర్ ఏక్ ధక్కా తెలంగాణా పక్కా......... జై తెలంగాణా....... జైజై తెలంగాణా" అంటూ గట్టిగా నినాదాలు చేశారు.)

శ్రీ కె.జానా రెడ్డి (నాగార్జునసాగర్) : తెలంగాణా ఆకలి అన్నం తింటే తీరేది కాదు...... తెలంగాణా వస్తేనే ఆకలి తీరుతుంది.

(ఈ దశలో సభలోని తెలంగాణా ప్రాంత కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి కొనసాగించిన "జై తెలంగాణా...... జై జై తెలంగాణా"......... "జై తెలంగాణా...... జై జై తెలంగాణా"......... అన్న నినాదాలతో సభ మారు మ్రోగిపోయింది. )

Mr. CHAIRMAN: If you are not taking the seats, I am bound to adjourn the House. All the questions are postponed and the House is adjourned to meet again on Thursday, i.e. on 03-02-2011 at 10.00 a.m.

(Then the House adjourned at 12.15 p.m.)